క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్‌: ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు సమక్షంలో శుక్రవారం విఠునాయక్‌ తండాకు చెందిన కాంగ్రెస్‌ నాయకులు ఎం.సుభాష్‌, ఆర్‌.వినోద్‌, ఎం.బబ్లూలను పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు కేషు, చందు, శంకర్‌ పాల్గొన్నారు.

వైద్యసేవలపై ఎమ్మెల్యే ఆరా



మాట్లాడుతున్న ఎమ్మెలే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్‌: ఖేడ్‌ ప్రాంతీయ ఆస్పత్రిని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డుల్లో చికిత్సలు పొందుతున్న, రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ రుబీనా నజీబ్‌, వైస్‌ చైర్మన్‌ పరశురాం, నాయకులు రోషన్‌రెడ్డి, అభిషేక్‌ షెట్కార్‌, సంగప్ప, గౌస్‌చిస్తి పాల్గొన్నారు.

ఖేడ్‌ డీఎస్పీగా వెంకట్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



డీఎస్పీని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నారాయణఖేడ్‌: ఖేడ్‌ డీఎస్పీగా జె.వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన శ్రీరాం అనారోగ్యంతో మృతిచెందారు. అప్పటి నుంచి బాలాజీ ఇన్‌చార్జి డీఎస్పీగా కొనసాగుతూ వచ్చారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న జె.వెంకట్‌రెడ్డిని ఉన్నతాధికారులు బదిలీ చేశారు. జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జగదీశ్వరాచారి, అబ్బెంద సర్పంచ్‌ సుదర్శన్‌పాటిల్‌, డీఎస్పీని సన్మానించారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



ఉపాధ్యాయుల వేశాధారణలో విద్యార్థులు

న్యాల్‌కల్‌(జహీరాబాద్‌): చాల్కి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా తుకారం, ఎంఈఓగా సంగమేశ్వర్‌, హెచ్‌ఎంగా నాగేశ్‌, ఉపాధ్యాయులుగా జనార్దన్‌, హన్మంత్‌, ఐశ్వర్య, భవానీ, జశ్విత, వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం గంగామోహన్‌ బహుమతులు ప్రదానం చేశారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్‌ హబ్బి రాజు

జహీరాబాద్‌ టౌన్‌: మొగుడంపల్లి మండలంలోని ధనసరి పంచాయతీ కార్మికులకు సర్పంచ్‌ హబ్బిరాజు శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్‌ జన్మదినం పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులకు దుస్తులను అందచేశారు. ఉప సర్పంచ్‌ రాజు, బీఆర్‌ఎస్‌ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌ కుల్‌కర్ణి, విజేందర్‌రెడ్డి, మానిక్‌, పాల్గొన్నారు.

జాతరకు బస్సులను ప్రారంభించిన డీఎం

నారాయణఖేడ్‌: పాపన్నపేట ఏడుపాయల జాతరలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఏడుపాయలకు శుక్రవారం ప్రత్యేక బస్సులను డీఎం మల్లేశయ్య ప్రారంభించారు. ఈ నెల 21వరకు నడిపే ప్రత్యేక బస్సులకు సంబంధించి మెదక్‌ డీఎం రవిచందర్‌తో ఆయన సమీక్షించారు. భక్తులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలు

జిన్నారం(పటాన్‌చెరు): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గుమ్మడిదలలో యువజన సంఘాల నాయకులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలను శుక్రవారం ప్రారంభించారు.

కేసీఆర్‌ జన్మదిన వేడుకలు

ముఖ్యమంత్రి కేసీఆర్‌ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కేక్‌ కట్‌ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పండుపంపిణీ చేశారు. నాయకులు మొక్కలు నాటారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా కృషి చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్‌ అని కొనియాడారు.



ఝరాసంగం(జహీరాబాద్‌): దుస్తులను పంపిణీ చేస్తున్న పీఠాధిపతి, రవికిరణ్‌



సంగారెడ్డి టౌన్‌: కేక్‌ కట్‌ చేస్తున్న జిల్లా పరిషత్‌ చైర్మన్‌ మంజుశ్రీ జైపాల్‌ రెడ్డి



హత్నూర(సంగారెడ్డి): కేక్‌ కట్‌ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ నాయకులు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): కేక్‌కట్‌ చేస్తున్న భారతీ నగర్‌ కార్పొరేటర్‌ సింధు ఆదర్శ్‌ రెడ్డి



జహీరాబాద్‌: పార్టీ నేతలతో కేసీఆర్‌ పుట్టినరోజు జరుపుకుంటున్న ఎంపీ బీబీ పాటిల్‌



జహీరాబాద్‌: కేక్‌ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



పటాన్‌చెరు: హనుమాన్‌ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సదాశివపేట(సంగారెడ్డి): కేక్‌ కట్‌ చేస్తున్న మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ చింతా గోపాల్‌



న్యాల్‌కల్‌(జహీరాబాద్‌): శ్రీ సిద్ధివినాయక ఆలయంలో పూజలు చేస్తున్న సర్పంచ్‌



హత్నూర(సంగారెడ్డి): కేక్‌ తినిపిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



జోగిపేట(అందోల్‌): ఎమ్మెల్యేకు కేక్‌ తినిపిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



సంగారెడ్డి టౌన్‌: కేక్‌ తినిపించుకుంటున్న పట్నం మాణిక్యం, బీరయ్య యాదవ్‌



జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలలో బీఆర్‌ఎస్‌ నేతల సంబురాలు

సంక్షేమంలో సీఎం కేసీఆర్‌ది ప్రత్యేక ముద్ర



కేక్‌ కట్‌ చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

పటాన్‌చెరు టౌన్‌: రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబీమా, రైతుబంధు, షాదీ ముబారక్‌ కల్యాణ లక్ష్మి, 24 గంటల విద్యుత్‌ వంటి పథకాలు దేశంలో అమలు చేసేందుకు చూస్తున్న మహా నాయకుడు కేసీఆర్‌ అని బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్‌ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు మండలం చిట్కుల్‌ గ్రామంలో ఎన్‌ఎంఆర్‌ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కేక్‌ కట్‌ చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం నీటితో వందల ఎకరాలు సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్క యువత సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా చేస్తున్న మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్‌ అన్నారు. దేశానికి ఏం చేస్తారని చాలా మంది వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని, గతంలో కూడా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో కష్టాలకోర్చి ప్రత్యేక తెలంగాణ సాధించారన్నారు. ఈసారి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ఆశీర్వదిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, వెంకటేశ్‌, మురళీ, మల్లేశ్‌, శ్రీను, ఎన్‌ఎంఆర్‌ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మునిపల్లి(అందోల్‌): ప్రతి కాలనిలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని బుస్సారెడ్డిపల్లి సర్పంచ్‌ మంతూరి స్వప్న శశికుమార్‌ తెలిపారు. శుక్రవారం బుస్సారెడ్డిపల్లిలో ఎన్‌ఆర్‌జీఎస్‌ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.

మహా శివరాత్రికి ఆలయాల ముస్తాబు

హత్నూర(సంగారెడ్డి): మహాశివరాత్రి పర్వ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల శివాలయాలు ముస్తాబయ్యాయి. హత్నూర శివాలయంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సాయంత్రం పల్లకి సేవ, ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి జాగరణ కోసం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి లింగోద్భావ కాలంలో ప్రత్యేకంగా అభిషేకాలు చేస్తారు. ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిపురం మాతా మనికేశ్వరి ఓంకార్‌ ఆశ్రమంలో శివరాత్రి నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబయ్యాయి. దౌల్తాబాద్‌, నవాబుపేట, కాసాల, గుండ్ల మాచునూర్‌, పల్పనూరు, వడ్డేపల్లి, తదితర గ్రామాల్లోని శివాలయంలో ఉత్సవాలకు ఏర్పాటు చేస్తున్నారు.

పటాన్‌చెరు: మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం సాయంత్రం 6 గంటలకు మైత్రి మైదానంలో నిర్వహించనున్న మహా జాగరణ, స్వర లింగోద్భవ కార్యక్రమాల ఏర్పాటును ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. జాగరణకు హాజరయ్యే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌ పద్మారావు గౌడ్‌, పశు సంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌ యాదవ్‌, ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి పుట్టిన రోజు పురస్కరించుకొని ప్రముఖ గాయకుడు గద్దర్‌, నరసింహ ఆలపించిన గీతాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు గోపాల్‌ రెడ్డి, ట్రాఫిక్‌ సీఐ ప్రవీణ్‌ రెడ్డి, వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ విజయ్‌ కుమార్‌, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్‌, సీనియర్‌ నాయకులు గూడెం మధుసూదన్‌ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్‌, పరమేష్‌ యాదవ్‌, ప్రమోద్‌ గౌడ్‌, మెరాజ్‌ ఖాన్‌, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌: కాశీవిశ్వేర ఆలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అర్చకులు మోహన్‌జ్యోషి, గురుజ్యోషి ఉత్సవ సంకల్పం, గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనం, రక్షాబంధనం, అఖండదీపస్థాపన, భేరిపూజ, ధ్వజారోహణం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, హారతి, మంత్రపుష్పం, అంకురారోహణం, శేషవాహనసేవ నిర్వహించారు.

సంగారెడ్డి టౌన్‌: సంగారెడ్డి శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. కేతకీ సంగమేశ్వరాలయంలో మహా రుద్ర హోమం నిర్వహించారు. ప్రధాన అర్చకులు నాగరాజ్‌ శర్మ శివకుమార్‌ పంతుళ్లు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

జహీరాబాద్‌: పట్టణంలోని పలు దేవాలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని కైలాసగిరి శివాలయం, సోమనాథ ఆలయం, సిద్ధేశ్వర ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు.

పటాన్‌చెరు టౌన్‌: రుద్రారం గణేష్‌ గడ్డ దేవస్థానంలోని శివాలయంలో ప్రత్యేక పూజలతో పాటు, శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మోహన్‌ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మునిపల్లి(అందోల్‌): మల్లారెడ్డి పేట గ్రామంలో శివపార్వతుల కల్యాణాన్ని వీరశైవ లింగాయత్‌ లింగ బలిజ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి. సంగమేశ్వర్‌ జరిపించారు. పీఆర్‌ఇఇ జగదీశ్వర్‌, సర్పంచ్‌ నాయికోటి శివజ్యోతి, రైతు సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్‌, పి.రవీందర్‌, శేఖర్‌, పాల్గొన్నారు.



హత్నూర(సంగారెడ్డి): బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం



సంగారెడ్డి టౌన్‌: హోమం నిర్వహిస్తున్న భక్తులు



జహీరాబాద్‌: కైలాసగిరి శివాలయం

సబ్సిడీ హెల్త్‌ కార్డులు ఇవ్వడం అభినందనీయం

హత్నూర(సంగారెడ్డి): పారిశుధ్య కార్మికులకు, ఆటో డ్రైవర్లకు సబ్సిడీపై హెల్త్‌ కార్డులు అందించడం అభినందనీయమని రాష్ట్ర మహిళా కమిషన్‌ చైర్‌పర్సన్‌ సునీత లక్ష్మారెడ్డి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్‌ దేవేందర్‌ రెడ్డిలు అన్నారు. శుక్రవారం సునీతమ్మ సేవ సంస్థ అధ్యక్షుడు శివశంకరరావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, పారిశుధ్య కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్‌ దేవేందర్‌ రెడ్డితో కలిసి మహిళా కమిషన్‌ చైర్‌పర్సన్‌ సునీత లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డిలోని న్యూరో హోమ్‌ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం సబ్సిడీపై హెల్త్‌ కార్డులు అందించడం పేద మధ్యతరగతి వారికి ఎంతో చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీ చైర్మన్‌ దుర్గారెడ్డి, న్యూరో హోమ్‌ ఆస్పత్రి మేనేజింగ్‌ డైరెక్టర్‌ కృష్ణమూర్తి, పాల్గొన్నారు.



హెల్త్‌ కార్డులను పంపిణీ చేస్తున్న సునీత లక్ష్మారెడ్డి, చైర్మన్‌ దేవేందర్‌ రెడ్డిలు

కంటి వెలుగు శిబిరం పరిశీలన

హత్నూర మండలం కాసాల గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని మహిళా కమిషన్‌ చైర్‌పర్సన్‌ సునీత లక్ష్మారెడ్డి పరిశీలించారు.

నర్మదా నది శివలింగానికి చిట్కుల్‌లో పూజలు

శివోత్సవంకు భారీ ఏర్పాట్లు

పటాన్‌చెరు టౌన్‌: చిట్కుల్‌లో ఆ పరమశివుడే తాండవించిన అనుభూతి భక్తులకు కలిగేవిధంగా 12 శివలింగాలకు భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం, నర్మదా నది నుంచి తీసుకవచ్చిన శివలింగాన్ని ప్రత్యేక పూజలు వేద పండితులతో నిర్వహిస్తారని బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌ అన్నారు. చిట్కుల్‌ సమీపంలోని మల్లన్న దేవాలయం వద్ద ఎంఎస్‌ఆర్‌ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే శివోత్సవం కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం నీలం మధు ముదిరాజ్‌, యువసేన నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్‌ మాట్లాడుతూ...మధ్యాహ్నం శివపార్వతులకు ఇస్నాపూర్‌ చౌరస్తా నుంచి చిట్కుల్‌ కార్యక్రమ వేదిక వరకు శోభ యాత్ర ఉంటుందన్నారు. శివోత్సవంకు భక్తులు వేల సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేశామన్నారు. శివపార్వతుల కల్యాణం, లింగోద్భవ సమయంలో అభిషేకం, హోమం, మహన్యాస రుద్రాభిషేకం నిర్వహిస్తారన్నారు. గీతామాధురి, శ్రీ కృష్ణ, రేవంత్‌, సాహితీ చాగంటి, మధు ప్రియ గాయనీగాయకులచే సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



బీఆర్‌ఎస్‌ నాయకులు నీలం మధు ముదిరాజ్‌

ప్రారంభమైన మల్లికార్జున స్వామి ఉత్సవాలు

పటాన్‌చెరు టౌన్‌: బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు కనుల పండువగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అకండ దీపారాధన, ధ్వజారోహణ, నవగ్రహారాధన అమ్మవారికి కుంకుమార్చన, స్వామివారికి బిల్వార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రథమ అర్చకులు ప్రహల్లాద తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ శశిధర్‌ రెడ్డి, జూనియర్‌ అసిస్టెంట్‌ శ్రీధర్‌లు మాట్లాడుతూ...ఉత్సవాల్లో భాగంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా శేషవాహన సేవ



ఝరాసంగం(జహీరాబాద్‌): శేషవాహన సేవలో అధికారులు, అర్చకులు

ఝరాసంగం(జహీరాబాద్‌): జిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన కేతకి సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం ప్రత్యేక పూజల్లో భాగంగా గర్భగుడిలోని పార్వతిపరమేశ్వరులకు రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనతో పాటు నిత్య పూజలు నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు శేషవాహన సేవ, ఊరేగింపు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శశిధర్‌, ఆలయ కమిటీ చైర్మెన్‌ నీల వెంకటేశం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నిధులు మంజూరు**

న్యాల్‌కల్‌(జహీరాబాద్‌): ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక శ్రద్ధతో మండలానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయి. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ కింద మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. రవిందర్‌, నర్సింహారెడ్డి, మండల సర్పంచ్‌ ఫోరం అధ్యక్షుడు రవికుమార్‌ సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీ బీబీ పాటిల్‌, ఎమ్మెల్యే మాణిక్‌రావుకు నాయకులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **19 మందికి కోవిడ్‌ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్‌: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయిం. శుక్రవారం 19మందికి కోవిడ్‌ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్‌ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్‌ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్‌ టెస్టులు 17 మందికి నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు

◆ **నేడు ఖేడ్‌కు మంత్రి హరీశ్‌రావు రాక**

నారాయణఖేడ్‌: రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు నారాయణఖేడ్‌ రానున్నారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. మనూరు మండలం బోరంచలో బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి ఉదయం 11.30గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఖేడ్‌ మండలం జగన్నాథ్‌పూర్‌లో కొత్త చెరువు నిర్మాణానికి 12.30గంటలకు శంకుస్థాపన, నాగల్‌గిద్ద మండలం మోర్గిలోని ఆదర్శపాఠశాలలో నిర్మించిన వసతిగృహం 1.30గంటలకు ప్రారంభోత్సవం, కరస్‌గుత్తిలో నిర్మించిన 30పడకల ఆస్పత్రిని 2గంటలకు మంత్రి ప్రారంభిస్తారని వివరించారు.

◆ **ప్రతి పేదవానికి డబుల్‌ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతి పేదవానికి డబుల్‌ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్‌ చేస్తూ బీఎస్పీ రామచంద్రాపురం, పటాన్‌చెరు, అమీన్‌పూర్‌ తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ సంజీవ, నియోజకవర్గ అధ్యక్షుడు సుంకు వినయ్‌ కుమార్‌లు మాట్లాడుతూ పేదల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. లీగల్‌ సెల్‌ కన్వీనర్‌ శ్రీశైలం పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడిగా వడ్డె కృష్ణ**

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడిగా కొడకంచి గ్రామానికి చెందిన వడ్డె కృష్ణను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని ఎంపిక చేశారు. మండల ఉపాధ్యక్షుడిగా రాజుగౌడ్‌, లక్ష్మన్‌, శ్రీను, రాజ్‌గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, ఆర్గనైజర్‌ సెక్రెటరీగా పల్నాటి భాస్కర్‌, మల్లేశ్‌, కార్యదర్శులు రాములు, ప్రకాశ్‌ తదితరులను ఎన్నుకున్నారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా నాగరాజు

జోగిపేట(అందోల్‌): మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జె.నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కె.శ్రీనివాస్‌, కార్యదర్శిగా అరిగే కిషోర్‌, డైరెక్టర్‌గా కె.అశోక్‌, అంతం శ్రీనివాస్‌, అల్లె యాదగిరి, జలగరి యాదగిరి, నాగుల పల్లి జోగయ్య, పుట్టి రమేశ్‌లు ఎన్నికయ్యారు. జహీరాబాద్‌ డివిజన్‌ అధికారి శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

చింతాప్రభాకర్‌ ఆరోగ్యం బాగుండాలని పూజలు

కంది(సంగారెడ్డి): చేనేతాభివృద్ధి సంస్థ చైర్మెన్‌, బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు చింతాప్రభాకర్‌ ఆరోగ్యం బాగుండాలని బీఆర్‌ఎస్‌ నాయకులు కందిలోని శ్రీ పాండురంగస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీడీసీ చైర్మెన్‌ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌ నరహరిరెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌ రెడ్డి, ఎంపీపీ సరళపుల్లారెడ్డిలు మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించే నాయకుడు చింతాప్రభాకర్‌ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్‌ ప్రభాకర్‌ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మెన్‌ కృష్ణగౌడ్‌, మార్కెట్‌ కమిటీ చైర్మెన్‌ చైల్వేరి ప్రభాకర్‌, పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌ రెడ్డి, జిల్లా నాయకులు రామకృష్ణరెడ్డి, మోహన్‌ రెడ్డి, శంకర్‌ గౌడ్‌, ఖాజాఖాన్‌ పాల్గొన్నారు.